దూరవిద్యలో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ?

ఎలక్ట్రానిక్స్ (ఈసీఈ) డిగ్రీ చదివాను. ఇప్పుడు ఫుడ్ అండ్ న్యూట్రిషన్ కోర్సును డిస్టెన్స్ /ఆన్‌లైన్‌లో చదవాలనుకుంటున్నాను. ఏ యూనివర్సిటీలు అందిస్తున్నాయి? - సీహెచ్ కీర్తి

■ దూరవిద్యలో ఎక్కువగా ఫుడ్ అండ్ న్యూట్రిషన్ డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సులు సబ్జెక్ట్‌పై అవగాహన కల్పించడానికి మాత్రమే ఉపయోగపడతాయి కానీ, ఉద్యోగాలు పొందడానికి అంతగా ఉపయోగపడవు. ఫుడ్ అండ్ న్యూట్రిషన్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు రెగ్యులర్‌గానే చదివితేనే విషయ పరిజ్ఞానం పెరిగి విద్యా/ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా/డిప్లొమా/సర్టిఫికెట్ కోర్సులు ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ-న్యూదిల్లీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-తెలంగాణ, కాకతీయ యూనివర్సిటీ- తెలంగాణ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ-ఆంధ్రప్రదేశ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ- గుజరాత్, అన్నామలై యూనివర్సిటీ-తమిళనాడు, సెంటర్ ఫర్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్-ఢిల్లీ, సింబయాసిస్ యూనివర్సిటీ- మహారాష్ట్రల్లో అందుబాటులో ఉన్నాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

బోధన రంగంలో అత్యున్నత ఉద్యోగాలకు తొలి మెట్టు యూజీసీ నెట్‌లో అర్హత సాధించడం. ఈ అవకాశం వచ్చినవారు దేశవ్యాప్తంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడవచ్చు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) అవకాశం వస్తే ప్రతి నెలా స్టైపెండ్ అందుకుంటూ పీహెచ్‌డీ పూర్తి చేసుకోవచ్చు. కొన్ని కేంద్రీయ సంస్థలు నెట్ స్కోరుతో ఉన్నత స్థాయి ఉద్యోగాలూ అందిస్తున్నాయి. ఈ పరీక్షను ఏడాదికి రెండుసార్లు ఎన్‌టీఏ నిర్వహిస్తోంది. తాజాగా వెలువడిన జూన్ ప్రకటన వివరాలిలా..



నెట్ వర్సెస్ సెట్..

నెట్ జాతీయ స్థాయి పరీక్ష. అందువల్ల ఈ స్కోరుతో దేశంలో ఏ రాష్ట్రం/ విశ్వవిద్యాలయంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకైనా పోటీ పడవచ్చు. సెట్ రాష్ట్ర స్థాయి పరీక్ష. అందువల్ల ఆ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకే పోటీ పడగలరు. నెట్ ఏటా రెండుసార్లు (సాధారణంగా జూన్, డిసెంబరుల్లో) నిర్వహిస్తారు. సెట్ కోసం ప్రత్యేకంగా క్యాలండర్ లేదు. నెట్‌లో అర్హత సాధించడం కష్టమే కానీ, ఏటా రెండుసార్లు నిర్వహించడం వల్ల అదే ప్రయత్నంలో ఉన్నవారు విజయవంతం కాగలరు. కొద్ది శ్రమతోనే సెట్‌లో గట్టెక్కవచ్చు. విలువ పరంగా చూస్తే నెట్‌కే అధిక ప్రాధాన్యం.

బోధన కొలువుల సాధనకు మొదటి మెట్టు!

నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) 83 సబ్జెక్టులు/విభాగాల్లో దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. భాషలు తప్పించి, మిగిలిన సబ్జెక్టుల ప్రశ్నలు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. ఇందులో అర్హత సాధించినవారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడవచ్చు. డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థలు మేటి స్కోరు ఉన్నవారికి అధిక వేతనంతో ఉద్యోగాలిస్తున్నాయి. పోటీ, ప్రవేశ పరీక్షల నిమిత్తం శిక్షణ ఇస్తోన్న సంస్థలూ నెట్ స్కోరుకు ప్రాధాన్యమిస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఎస్సీ, ఓబీసీ, దివ్యాంగ విభాగాల్లో నేషనల్ ఫెలోషిప్పులు పొందడానికి నెట్ తప్పనిసరి. కొన్ని ప్రభుత్వ, అనుబంధ సంస్థలు (మహారత్న, నవరత్న కంపెనీలు) నెట్ స్కోర్‌తో మేనేజ్‌మెంట్ ట్రెయినీ హోదాతో లీగల్, హ్యూమన్ రిసోర్సెస్, మార్కెటింగ్ తదితర విభాగాల్లో ఉద్యోగాలు అందిస్తున్నాయి. ప్రైవేటు సంస్థలు సైతం నెట్ అర్హులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పిస్తున్నాయి.

పరీక్ష ఇలా...

ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. వీటికి 300 మార్కులు. 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. పేపర్ 1 అభ్యర్థులందరికీ ఉమ్మడిగా ఉంటుంది. 50 ప్రశ్నలకు వంద మార్కులు. రెండో పేపర్ వంద ప్రశ్నలు 200 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రశ్నపత్రం అభ్యర్థి ఎంచుకున్న విభాగం/సబ్జెక్టు నుంచి ఉంటుంది. రుణాత్మక మార్కులు లేవు. పరీక్ష వ్యవధి 3 గంటలు. పేపర్ 1, 2 మధ్య విరామం లేదు. పరీక్షను రోజూ ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తారు.

పేపర్ 1: ఇందులో 10 విభాగాలు ఉన్నాయి. అవి.. టీచింగ్ ఆప్టిట్యూడ్, రిసెర్చ్ ఆప్టిట్యూడ్, కాంప్రహెన్షన్, కమ్యూనికేషన్, మ్యాథమెటికల్ రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, డేటా ఇంటర్‌ప్రెటేషన్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ), పీపుల్, డెవలప్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్, హయ్యర్ ఎడ్యుకేషన్ సిస్టం.

అభ్యర్థి బోధన, పరిశోధన రంగంలో రాణించగలరా, లేదా తెలుసుకునేలా ప్రశ్నలు వస్తాయి. ఆలోచన విధానం, ఆంగ్లాన్ని అర్థం చేసుకునే తీరు, గణితంలో ప్రాథమిక పరిజ్ఞానం, తర్కం, విశ్లేషణ సామర్థ్యం, కమ్యూనికేషన్ సాధనాలు, అభివృద్ధి, పర్యావరణం, ఉన్నత విద్యలకు సంబంధించి ప్రశ్నలు వస్తాయి.

ముఖ్య వివరాలు

విద్యార్హత: సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నాన్ క్రీమీ లేయర్, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు 50 శాతం మార్కులు చాలు. ప్రస్తుతం పీజీ కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత పొందడానికి వయసు నిబంధన లేదు. జేఆర్ఎఫ్ కోసం జూన్ 1, 2023 నాటికి 30 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నాన్ క్రీమీ లేయర్, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, మహిళలకు గరిష్ఠ వయసులో ఐదేళ్ల వరకు సడలింపు.

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: మే 31 సాయంత్రం 5 వరకు.

దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1150. ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్), ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈబీసీ)కు రూ.600; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు రూ.325.

పరీక్షలు: జూన్ 13 నుంచి 22 వరకు.

వెబ్‌సైట్: https://ugcnet.nta.nic.in/

పేపర్–2: ప్రశ్నలన్నీ అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్టు నుంచే ఉంటాయి. ఆ విభాగంలో.. ప్రాథమికాంశాలు, అనువర్తనం, విశ్లేషణ, అవగాహన, జ్ఞానం పరిశీలించేలా వీటిని అడుగుతారు. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే. అయినప్పటికీ.. సబ్జెక్టులో లోతైన పట్టున్నవారే సమాధానం ఇవ్వగలరు. ప్రతి అంశాన్నీ విస్తృతంగా, సూక్ష్మంగా చదివితేనే నెగ్గగలరు.

రిఫరెన్స్ పుస్తకాలు

ట్రూమెన్స్/అరిహంత్/ఉప్‌కార్/ టాటా మెక్‌గ్రాహిల్స్/ పియర్సన్.. వీటిలో ఏదైనా ఒకటి లేదా రెండు పుస్తకాలు తీసుకోవచ్చు.

జేఆర్ఎఫ్..

జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్) అవకాశం వచ్చినవారు మేటి సంస్థల్లో పరిశోధన (పీహెచ్‌డీ) దిశగా అడుగులేయవచ్చు. వీరికి మొదటి రెండేళ్లలో ప్రతి నెలా రూ.31,000 చెల్లిస్తారు. అనంతరం ఎస్ఆర్ఎఫ్‌కు అర్హత సాధిస్తే రూ.35,000 చొప్పున స్టైపెండ్ అందుతుంది. సంబంధిత సంస్థ వసతి కల్పించకపోతే స్టైపెండ్‌లో 30 శాతం వరకు హెచ్ఆర్ఏ రూపంలో చెల్లిస్తారు. ప్రతి ఏటా కంటింజెన్సీ గ్రాంటు అందుతుంది.

కటాఫ్ అంచనా..

సబ్జెక్టు బట్టి మారుతుంది. ఆ సబ్జెక్టులో ఎంత మంది పరీక్ష రాశారు, ప్రశ్నపత్ర కఠినత్వం ప్రకారం ఈ మార్పులు ఉంటాయి. లెక్చరర్‌షిప్ అయితే ఏ సబ్జెక్టు అయినప్పటికీ అన్ రిజర్వ్‌డ్ అభ్యర్థులు 200 మార్కులు పొందితే సరిపోతుంది. అదే జేఆర్ఎఫ్ కోసమైతే 220 వరకు రావాలి. కొన్ని సబ్జెక్టుల్లో లెక్చరర్‌షిప్ 180, జేఆర్ఎఫ్ 200కే లభిస్తోంది.

గతంలో అడిగిన ప్రశ్నలు పునరావృతం కావడానికి అవకాశం తక్కువే. అయినప్పటికీ పాత ప్రశ్నపత్రాల ద్వారా.. ప్రశ్నలు ఏ స్థాయిలో, ఏ విధంగా అడుగుతున్నారో తెలుస్తుంది. దీంతో వాటిని ఎదుర్కోవడానికి ఏం నేర్చుకోవాలో అవగతమవుతుంది.

సన్నద్ధత సూత్రాలు

1. యూజీసీ వెబ్‌సైట్‌లో సబ్జెక్టులవారీ సిలబస్ వివరాలు ఉన్నాయి. వాటిని ప్రామాణికంగా తీసుకోవాలి.
2. ప్రశ్నలు ఆ సబ్జెక్టులో అభ్యర్థికెంత పట్టు ఉందో తెలుసుకునేలా రూపొందిస్తారు. ప్రాథమికాంశాలపై పూర్తి అవగాహన ఉండాలి. కొన్ని ప్రశ్నలు పలు అంశాలను జోడించి అడుగుతారు. ఇలాంటివాటికి సబ్జెక్టులోని ప్రతి అంశం పైనా లోతైన పరిజ్ఞానం అవసరం.
3. ముందుగా ఆ సబ్జెక్టులో ఇంటర్మీడియట్, తర్వాత డిగ్రీ పాఠ్యాంశాలను విస్తృతంగా చదవాలి. ఆ తర్వాత పీజీ, రిఫరెన్స్ పుస్తకాలను అధ్యయనం చేయాలి.
4. రిఫరెన్స్ పుస్తకాలను పరిమితంగా ఎంచుకుని, వాటినే విస్తృతంగా చదవాలి.
5. చదువుతున్నప్పుడే ముఖ్యాంశాలను నోట్సు రాసుకోవాలి. పరీక్షకు ముందు వీటిని మరోసారి మననం చేయాలి.
6. పరీక్షలో విజయానికి పాత ప్రశ్నపత్రాలే దిక్సూచి. వీటి నుంచి.. ప్రశ్నలడిగే విధానం, వాటి స్థాయి, అంశాలవారీ లభిస్తోన్న ప్రాధాన్యం తెలుసుకోవచ్చు. సన్నద్ధతలో అవసరమైన మార్పులు చేసుకోవచ్చు.

7. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సెట్/స్లెట్ పేపర్లు పరిశీలించవచ్చు. జేఎల్, డీఎల్ ప్రశ్నపత్రాలూ ఉపయోగపడతాయి. పీజీ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల అధ్యయనమూ మేలు చేస్తుంది.
8. సన్నద్ధత పూర్తయిన తర్వాత కనీసం పది మాక్ టెస్టులు రాయాలి. ఇందులో సాధించిన స్కోరు గమనించాలి. ఏ చాప్టర్లు/ విభాగాల్లో తప్పులొస్తున్నాయో తెలుసుకుని వాటిపై మరింత శ్రద్ధ వహించాలి. ఇదే పద్ధతిని చివరి పరీక్ష వరకు కొనసాగిస్తే విజయవంతం కావచ్చు.
9. రుణాత్మక మార్కులు లేవు కాబట్టి బాగా ఆలోచించి తెలియని ప్రశ్నకూ జవాబును ఊహించి, గుర్తించాలి.
10. ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉన్నా, ప్రశ్నలో ఏమైనా పొరపాట్లు ఉన్నా బోనస్ మార్కులు ఇస్తారు. అయితే ఆ ప్రశ్నకు ఏదో ఒక ఆప్షన్ జవాబుగా గుర్తించినవారికే ఇవి దక్కుతాయి. ఏ సమాధానమూ ఇవ్వనివారికి ఈ మార్కులు జతచేయరు. అందువల్ల తెలియని ప్రశ్నలైనా వదలొద్దు.

కుంగిపోతావా? ముందుకెళ్తావా?

ఎంత కష్టపడ్డా తరగతిలో వెనుకబడిపోతున్నాననో, మాక్ టెస్టుల్లో ఆశించిన స్కోరు రావటంలేదనో, సబ్జెక్టు సరిగా బోధపడటం లేదనో.. చాలామంది విద్యార్థులు బాధపడుతుంటారు. 'ఒక సమస్య నుంచి బయటపడ్డామనుకునేలోపే మరోటి వచ్చి ముందు నిలుస్తోంది. ఏం చేయాలో పాలుపోవడంలేదు' అంటూ నిరాశ పడుతుంటారు. తాను చేసే ప్రయత్నాలు సరిగ్గా ఫలించటం లేదంటూ ఒకరోజు సాత్విక ఇలాగే తండ్రి దగ్గర బాధపడింది.

'అయితే నీకో ప్రయోగం చేసి చూపిస్తా' అంటూ ఆయన కూతుర్ని

ప్రేరణ

వంటగదిలోకి తీసుకెళ్లారు. మూడు వేర్వేరు గిన్నెల్లో నీళ్లు పోసి స్టవ్ వెలిగించారు. నీళ్లు వేడెక్కుతుంటే ఒకదాన్లో బంగాళాదుంపలు, రెండోదాన్లో గుడ్లు, ఇంకో గిన్నెలో కాఫీ గింజలు వేశారు. కాసేపటి తర్వాత చూస్తే.. దుంపలు మెత్తగా, గుడ్లు గట్టిగా అయ్యాయి. కాఫీ గింజలు నీళ్లలో మరిగి సువాసనలు వెదజల్లాయి.

'మరిగే నీళ్లలోనే మూడింటినీ వేశాం. ఒక్కోదాని ప్రతిస్పందన ఒక్కో రకంగా ఉంది. దీన్నే జీవితానికీ అన్వయించుకోవచ్చు. నీ చుట్టుపక్కలా, నిజ జీవితంలోనూ ఎన్నో రకాల పరిస్థితులు ఎదురవుతూనే ఉంటాయి. వాటి ప్రభావంతో మరీ బలహీనపడి కుంగిపోతావా? అతిగా కఠినంగా మారతావా? లేకపోతే సడలని ఉత్సాహంతో ముందుకుసాగుతూ... సానుకూల ఆలోచనల పరిమళాన్ని నీ చుట్టూ వ్యాప్తి చేస్తావా? ఏదైనా నీ చేతుల్లోనే ఉంటుంది. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశావహంగా ఆలోచించాలి. నిరుత్సాహంతో అక్కడే ఆగిపోకూడదు' అని చెప్పారు.

ఈ వంటింటి ప్రయోగం సాత్వికకు చక్కగా బోధపడింది. ఆమెలో గూడుకట్టుకున్న నిరాశ తగ్గిపోయి మొహంలో వెలుగు వచ్చేసింది.

ఔషధ తయారీలో.. అత్యుత్తమ అవకాశాలు!

వైద్యశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా.. కొత్త కొత్త వ్యాధులు, వైరస్‌లు మానవాళి మీద దాడిచేస్తూనే ఉన్నాయి. కరోనా, ఎబోలా వంటి మహమ్మారులు.. అంతుపట్టని క్యాన్సర్లు వేధిస్తూనే ఉన్నాయి. ఇటువంటి రోగాలను సమర్థంగా ఎదుర్కొనే మందులు కనిపెట్టడానికి నిరంతర పరిశోధన, కఠోర శ్రమ, అవిరళ కృషి అవసరం. అవిశ్రాంతంగా చేసే ఆ శోధనలే భవిష్యత్తు తరాలకు భరోసానిచ్చేది. ఇటువంటి సమున్నత బాధ్యతను భుజాలకెత్తుకుని ప్రజల కోసం పనిచేసేవారే బయోఫార్మాస్యూటికల్స్ నిపుణులు. ప్రస్తుతం ఈ రంగంలో లోతైన పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు జరుగుతుండటం వల్ల అవకాశాలూ పెరిగాయి.

ఆధునిక సైన్స్‌లో బయోఫార్మాస్యూటికల్స్ ఓ కొత్త చరిత్రకు నాంది పలికింది. బయోటెక్నాలజీ ప్రపంచ గతిలో సానుకూల మార్పులు తీసుకురావడమే కాదు.. మనిషి జీవితంలో ప్రతి చిన్న అంశాన్నీ ప్రభావితం చేసింది. ఇంతటి ముఖ్యమైన రంగంలో పరిశోధన, అభివృద్ధి దశలో కెరియర్ అవకాశాలకు కొదవ లేదు. సునిశితమైన బయోటెక్నలాజికల్ పద్ధతులను అనుసరించి లివింగ్ సెల్స్, ఆర్గానిజమ్స్‌తో తయారైన ఔషధాలను బయోఫార్మాస్యూటికల్స్ అంటున్నారు. మాలిక్యులర్ బయాలజీ పద్ధతులను ఉపయోగిస్తూ తయారైన మందులను ఇలా పిలుస్తున్నారు. ఇలా తయారైన ఔషధాలు సింథటిక్ డ్రగ్స్‌కు భిన్నమైనవి, వాటితో పోలిస్తే క్లిష్టమైనవి. కఠినమైన వ్యాధులు, ప్రాణాపాయం ఉన్న పరిస్థితుల్లో వీటిని అధికంగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం వీటిని వ్యాక్సిన్లు, పెప్టైడ్స్, యాంటీజెన్స్, హార్మోన్స్, సైటోకైన్స్, ఎంజైమ్స్, అలర్జెనిక్స్, సెల్ థెరపీస్, జీన్ థెరపీస్, ఆర్గాన్స్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్స్, మోనోక్లోనల్ యాంటీబాడీస్.. ఇలా ఉపయోగిస్తున్నారు.

ఎన్నో ఆవిష్కరణలు...

ప్రస్తుతం భారత్‌లో ఈ తరహా పరిశోధనలు ముందుకు నడిపించేందుకు సైన్స్ అండ్ రిసెర్చ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో అవసరం అవుతున్నారు. ఈ రంగంలో ఉద్యోగాలు నాలెడ్జ్, ఇన్నోవేషన్, డిస్కవరీ, సైన్స్‌ల మేలు కలయిక. పరిశ్రమలు, రెగ్యులేటరీ బాడీస్, విద్యాసంస్థలు, రిసెర్చ్‌లో అవకాశాలు పొందడమే కాకుండా.. తమ ఆవిష్కరణలతో దేశానికి సేవ చేసే సదవకాశాన్ని పొందవచ్చు.

● ప్రస్తుతం మన దేశం బయోఫార్మాస్యూటికల్స్‌లో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు కేంద్ర బిందువుగా మారుతోంది. ఈ రంగంలో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, క్వాలిటీ ఎస్యూరెన్స్ అండ్ డెవలప్‌మెంట్, క్లినికల్ ట్రైల్స్.. వంటి పలు విభాగాల్లో ఉద్యోగ అవకాశాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్స్ సంఖ్యలో ఇండియా మూడోస్థానంలో ఉంది. ఇందులో దాదాపు 4,237 అంకుర సంస్థలు బయోటెక్ రంగంలోనే ఉన్నాయి. 2019తో పోలిస్తే ఇది 25 శాతం ఎక్కువ! ఇది చాలు, ఈ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో చెప్పడానికి. చాలా తక్కువ సమయంలో వేగం పుంజుకుంది. ఇందులో నూతన టెక్నాలజీలను అవలంబిస్తూ ఉండటం వల్ల (జీనోమ్స్, జీన్ ఎడిటింగ్.. వంటివి), డిజిటలైజేషన్ అవుతుండటం వల్ల (5జీ, క్వాంటమ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్..) ఆవిష్కరణలు మరింత వేగంగా జరుగుతున్నాయి.

కోర్సులు

ఫార్మాస్యూటికల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో మన దేశ యువత మరింతగా రాణించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్- నైపర్' సంస్థలను ప్రారంభించి నిర్వహిస్తోంది. ఇవి అహ్మదాబాద్, గువాహాటి, హాజీపూర్, హైదరాబాద్, కోల్‌కతా, రాయ్‌బరేలి, ఎస్.ఏ.ఎస్.నగర్‌లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా నిర్వహించే నైపర్ - జేఈఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ విద్యాసంస్థల్లోకి ప్రవేశం దొరుకుతుంది.

● కొత్తగా నైపర్‌లో ఎంటెక్ బయోఫార్మాస్యూటికల్స్ కోర్సును ప్రవేశపెట్టారు. దీంతోపాటు ఇక్కడ.. మెడిసినల్ కెమిస్ట్రీ, నేచురల్ ప్రొడక్ట్స్, ట్రెడిషనల్ మెడిసిన్, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ, రెగ్యులేటరీ టాక్సికాలజీ, ఫార్మాస్యూటిక్స్, బయోటెక్నాలజీ, రెగ్యులేటరీ అఫైర్స్, ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ఫార్ములేషన్స్), ఫార్మసీ ప్రాక్టీస్, క్లినికల్ రిసెర్చ్, మెడికల్ డివైజెస్, ఫార్మా స్యూటికల్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు చదివే అవకాశం ఉంది. ఎంఎస్ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఎంటెక్ ఫార్మసీ, ఎంబీఏ ఫార్మసీ కోర్సులు, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ సైతం చేసే అవకాశం ఉంది.

అర్హత

నైపర్ జేఈఈ రాసేందుకు జీప్యాట్/గేట్/నెట్ ఎందులోనైనా ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రాడ్యుయేషన్ స్థాయిలో కనీసం 60 శాతం మార్కులు లేదా 6.75 గ్రేడ్ పాయింట్లు పొంది ఉండాలి. ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మే 16వ తేదీ వరకూ గడువు ఉంది.



– డా.యు.ఎస్.ఎన్.మూర్తి, డైరెక్టర్.. నైపర్, గువాహాటి

నోటిఫికేషన్స్

అప్రెంటిస్‌షిప్

గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటిస్‌లు

హైదరాబాద్ బాలానగర్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) అప్రెంటిస్ శిక్షణకు దరఖాస్తులు కోరుతోంది.
● ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 74
● టెక్నీషియన్ (డిప్లొమా) అప్రెంటిస్: 52
● జనరల్ స్ట్రీమ్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 24
మొత్తం ఖాళీలు: 150.
ట్రేడ్/ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, ఫార్మసీ, ఎంఎల్‌టీ, బీకాం, బీఎస్సీ.
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/ డిగ్రీ.
ఎంపిక: డిప్లొమా/ డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా. ఇంటర్వ్యూ, రాత పరీక్ష, దరఖాస్తు ఫీజు లేదు.
వాక్ ఇన్ తేదీలు: మే 23, 24, 25

178 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలు

(హెచ్ఏఎల్) అప్రెంటిస్ శిక్షణలో భాగంగా 178 ఐటీఐ ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ట్రేడ్: ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్, టర్నర్, వెల్డర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ, సీవోపీఏ, ప్లంబర్, పెయింటర్, డీజిల్ మెకానిక్, మోటార్ వెహికల్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మ్యాన్- సివిల్, డ్రాఫ్ట్స్‌మ్యాన్- మెకానికల్.
అర్హత: సంబంధిత ట్రేడులో ఐటీఐ.
వాక్ ఇన్ తేదీలు: మే 17, 18, 19
వేదిక: ఆడిటోరియం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్, హెచ్ఏఎల్ ఏవియానిక్స్ డివిజన్, బాలానగర్, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://hal-india.co.in/Careers/M__206

బెంగళూరులో గ్రాడ్యుయేట్ ఇంజినీర్‌లు...

బెంగళూరులోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) అప్రెంటిస్ శిక్షణలో భాగంగా గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్, మెకానికల్/ ఇండస్ట్రియల్/ ప్రొడక్షన్ / మెక్‌ట్రానిక్స్, మెటలర్జీ అండ్ మెటీరియల్ సైన్స్, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్/ ఇన్ఫర్మేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి-కమ్యూనికేషన్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో కనీసం 60% మార్కులతో బీఈ, బీటెక్.
ఎంపిక: బీఈ, బీటెక్ సెమిస్టర్ మార్కుల ఆధారంగా.
దరఖాస్తు: గూగుల్ ఫాం ద్వారా.
దరఖాస్తుకు చివరి తేదీ: 17.05.2023.
వెబ్‌సైట్: https://hal-india.co.in/Careers/M__206

సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో..

బిలాస్‌పూర్‌లోని సౌత్‌ఈస్ట్ సెంట్రల్ రైల్వే (ఎస్ఈసీఆర్) ఆధ్వర్యంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్, డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం 548 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: ఫిట్టర్, పెయింటర్, ప్లంబర్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మ్యాన్, టర్నర్, వైర్‌మ్యాన్, గ్యాస్‌కట్టర్, ఫొటోగ్రాఫర్ తదితరాలు.
అర్హత: టెన్త్‌తో పాటు సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి 10+2/ ఐటీఐ. **వయసు:** 15-24 ఏళ్లు ఉండాలి.
అప్రెంటిస్‌షిప్ కాలవ్యవధి: ఏడాది.
ఎంపిక: అకడమిక్ మార్కుల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03.06.2023.
వెబ్‌సైట్: https://secr.indianrailways.gov.in/

అణుశక్తి కార్పొరేషన్‌లో..

తమిళనాడు రాష్ట్రం కల్పక్కంలోని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్), అటామిక్ పవర్ స్టేషన్ 96 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ట్రేడులు: కార్పెంటర్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రాం అసిస్టెంట్, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (సివిల్), డ్రాఫ్ట్స్‌మ్యాన్ (మెకానికల్), ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ల్యాబొరేటరీ అసిస్టెంట్ - కెమికల్ ప్లాంట్, మెషినిస్ట్, మేసన్ (బిల్డింగ్ కన్‌స్ట్రక్టర్), ప్లంబర్, టర్నర్, వెల్డర్.
అర్హత: 8వ తరగతి, పన్నెండో తరగతి, సంబ